విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 26 జనవరి 2025 పేజీలు : 6 వెల : 2.00



## నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు



తెలంగాణ ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ఆదివారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల అటవీ ప్రాంతంలో పెద్దపులి టెన్షన్




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ శివారులో ఆవును పెద్దపులి చంపినట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నాలుగు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. చనిపోయిన ఆవును తినడానికి శుక్రవారం మళ్లీ పులి వచ్చే అవకాశం ఉండడంతో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కొడిమ్యాల అటవీ ప్రాంతం 40 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. 30 ఏండ్లుగా పెద్దపులి కనపడిన దాఖలాలు లేవు. అకస్మాత్తుగా పులి గ్రామ శివారులోకి రావడం, ఆవును చంపడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా మగపులిగా ప్రాథమికంగా నిర్ధారించారు. సిర్పూర్ కాగజ్ నగర్ ఏరియాలో కనిపించినఎస్12, భూపాలపల్లి ప్రాంతంలో కనిపించిన ఎస్8 పులుల్లో ఏదో ఒకటిగా అనుమానిస్తున్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ ప్రాంతంలో నాలుగు నెలలుగా ఎస్ 12 పులి కనిపించడం లేదని అధికారులు తెలిపారు. అప్రమత్తమైన ఆఫీసర్లు.. పెద్దపులి నుంచి ప్రజలను రక్షించడంతో పాటు పులికి హాని కలగకుండా ఎఫ్ఆర్వో మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కొండాపూర్, బొల్లెంచెరువు, దమ్మయ్యపేట, రామకృష్ణాపూర్, నల్లగొండ, సూరంపేట గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. వ్యవసాయ పనులకు ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. గతంలో కరెంట్? తీగలు అమర్చి వన్యప్రాణులను వేటాడిన స్మగ్లర్ల వివరాలు సేకరించి బైండోవర్ చేయాలని నిర్ణయించారు. పులికి హాని తలపెట్టకుండా నాలుగు బృందాలుగా ఏర్పడి మండలంలో గాలింపు చర్యలు చేపట్టారు. వేములవాడలో...జగిత్యాల జిల్లాలో పెద్దపులి సంచారంతో వేములవాడ ఫారెస్ట్? ఆఫీసర్లు అలర్ట్? అయ్యారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే పెద్దపులి జాడ కోసం అడవుల్లో గాలిస్తున్నారు. కొండాపూర్?లో కనిపించిన పెద్దపులి వేములవాడ పరిధిలోని చందుర్తి, మల్యాల అటవీ ప్రాంతంలోకి వచ్చే అవకాశం ఉండడంతో వేములవాడ ఎఫ్ఆర్వో?ఖలీలుద్దీన్, చందుర్తి, మల్యాల డీఆర్వో రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఫారెస్ట్? సిబ్బంది వేములవాడ రూరల్? మండలం నమిలిగుండుపల్లి, నూకలమర్రి, చందుర్తి మండలం తిమ్మాపూర్, చందుర్తి, మల్యాల, మోత్కురావుపేట, రుద్రంగి, రామన్నపేట ప్రాంతాల్లో సెర్చింగ్? చేస్తున్నారు. అడవిలో నీళ్లు తాగేందుకు రావచ్చనే ఉద్దేశంతో కాలి ముద్రలను గుర్తించే పనిలో పడ్డారు. రాత్రి వేళల్లో పులి సంచారం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఆర్వో ఖలీలుద్దీన్ సూచించారు. పులి జాడ కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

## నాగోబా జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు కలెక్టర్ రాజర్షి షా




నాగోబా మహా జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా చెప్పారు. నాగోబా జాతర ఏర్పాట్లను శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా తో కలిసి పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, తై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను పరిశీలించి వేగంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నాగోబా జాతరపై దర్బార్ హాల్ లో ప్రభుత్వ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈనెల 28న రాత్రి 10 గంటలకు వరూళి ప్రతిష్ఠ (మట్టితో తయారు చేసిన పుట్ట) పూజతో జాతర ప్రారంభమవుతుందన్నారు. జనవరి 31న నాగోబా దర్బార్ ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 4 వరకు జాతరలో జంతుబలి, మద్యం, ప్లాస్టిక్ పై నిషేధం విధిస్తున్నట్లు చెప్పారు. నాగోబాకు వచ్చే ప్రతి బస్ కు జాతర స్టిక్కర్లు అతికించాలన్నారు. జాతరను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొజ్జు పిలుపునిచ్చారు. సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్నాన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కరీంనగర్ లో బీఆర్ఎస్ కు షాక్-కారు దిగి కాషాయదళంలో

## చేరిక మేయర్ సునీల్ రావు



కరీంనగర్ లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. నగర పాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు పంపించి మేయర్ తో పాటు ఇద్దరు కార్పొరేటర్లు, పెద్ద ఎత్తున కార్యకర్తలతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. బీఆర్ఎస్ లో కొందరి నేతల వైఖరి నచ్చక, అభివృద్ధిని కాంక్షిస్తూ బండి సంజయ్ నేతృత్వంలో నగరాభివృద్ధి జరుగుతుందని భావించి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కారు దిగి కాషాయ దళంలో చేరిన మేయర్ పై గులాబీ శ్రేణులు భగ్గుమన్నాయి. అవినీతి నుంచి తప్పించుకోవడానికే బీజేపీలో చేరినట్లు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. రిపబ్లిక్ డే సందర్భంగా సునీల్ రావు మేయర్ హోదాలో కార్పొరేషన్ కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఎగరవేయన్నారు. తద్వారా బీజేపీకి చెందిన మేయర్ జెండా ఆవిష్కరణతో కార్పొరేషన్ పై కాషాయానికి చెందిన నేత జెండా ఎగరవేయడం కార్పొరేషన్ తమ వశం అయిందనే భావనలో బీజేపీ ఉంది. మేయర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు సైతం బీజేపీలో చేరుతున్నట్లు ముందుగా ప్రచారం జరిగింది. అయితే కేటిఆర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రంగంలోకి దిగి మేయర్ వెంట కార్పొరేటర్లు బీజేపీలో చేరకుండా కట్టడి చేయడంతో ప్రస్తుతం మేయర్ తో పాటు కార్పొరేటర్ లు శ్రీదేవిచంద్రమౌళి, లెక్కల స్వప్న వేణు మాత్రమే బీజేపీలో చేరారు. 20 మంది కార్పొరేటర్లకు చేరుతున్నట్లు బండి సంజయ్ ముందు సునీల్ రావు ప్రస్తావించగా అవినీతి, భూకబ్జాల కేసులు ఉన్న వారిని పార్టీలో చేర్చుకోబోమని బండి సంజయ్ ప్రకటించారు. వేడెక్కిన కరీంనగర్ రాజకీయాలు మేయర్ సునీల్ రావు బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి బీజేపీలో చేరడంతో కరీంనగర్ రాజకీయాలు హీటెక్కాయి. చట్టసభలకు ఎన్నికలు జరిగిన తర్వాత ఇతర పార్టీల నుంచి అధికార పార్టీలోకి వలసలు సర్వసాధారణమే అయినా తాజాగా కరీంనగర్ మేయర్ పార్టీ మారడం సంచలనంగా మారింది. ఈ నిర్ణయం బీఆర్ఎస్ పార్టీలో కలకలాన్ని రేపింది. మరోనాలుగు రోజుల్లో మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగియనున్న తరుణంలో మేయర్ సునీల్ రావు తీసుకున్న నిర్ణయం పెద్దగా ఆశ్చర్యం కలగకపోయినా... బీఆర్ఎస్ వర్గాలు మాత్రం మండిపడుతున్నాయి. మేయర్ పై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ పలువురు కార్పొరేటర్లు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అటు మేయర్ సైతం ఎమ్మెల్యేపై ఘాటుగానే స్పందించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## రూ.5 కోట్లతో ఉడాయించిన వ్యాపారి



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని జైభవాని పాన్ బ్రోకర్స్ యజమాని మార్వాడి వ్యాపారి జితేందర్ సుమారు రూ.5 కోట్లతో ఉడాయించాడు. అవరసరం కోసం మార్వాడి వద్ద బంగారం కుదువ పెట్టి డబ్బులు తీసుకున్న వారు, అధిక వడ్డీకి ఆశపడిన ఆయనకు డబ్బులు ఇచ్చిన వారు లబోదిబోమంటున్నారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్కు చెందిన మార్వాడి వ్యాపారులు కొన్ని సంవత్సరాల కిందట గుట్టకు వచ్చి మొదటగా పాన్ బ్రోకర్ వ్యాపారం మొదలు పెట్టారు. కొన్ని నెలల తర్వాత వాళ్లకు సంబంధించిన వారిని కూడా పట్టణానికి తీసుకొచ్చి మరి కొన్ని షాపులు తెరిపించారు. అందులో ఒకరైన జితేందర్ సింగ్ పట్టణ ప్రజలకు ఎక్కువ వడ్డీ ఆశ చూపడంతోపాటు బంగారం కుదవ పెట్టుకొనేవాడు. ఈ క్రమంలో సుమారు రూ.5 కోట్ల వరకు బకాయిలతో రాత్రికి రాత్రే ఉడాయించాడు. దాంతో బాధితులు శుక్రవారం రాత్రి షాప్ వద్ద ఆందోళన నిర్వహించారు. పోలీసులు జోక్యం చేసుకొని వ్యాపారీ ఆచూకీ తెలుసుకుంటామని, బాధితులంతా వివరాలతో తమను సంప్రదించాలని సూచించారు. ఇదిలా ఉండగా, ఆ వ్యాపారి బంధువులైన దుర్గా పాన్ బ్రోకర్స్కు బాధితులు దాడి చేయబోగా పోలీసులు నియంత్రించి యజమానులను అదుపులోకి తీసుకున్నారు.

# పరకాలను ధ్వంసం చేసిందే చల్లా ధర్మారెడ్డి



**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్..**

**-రేవూరిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం...**

**జనవరి25బీ హన్మకొండ జిల్లాబీ పరకాల టౌన్(మన వార్త ప్రతినిధి రమేష్)**ఎంతో ప్రాముఖ్యం కలిగిన పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ఇసుక, మొరం దందాలు చేసి దోచుకుని, దాచుకున్న వ్యక్తే పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం రోజున పరకాల బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శవయాత్ర, దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనాడు పరకాల అభివృద్ధిపై దృష్టి పెట్టని ధర్మారెడ్డి తన సొంత కాంట్రాక్టుల కోసం ప్రతి గ్రామంలో ఇసుక, మొరం దందా నడిపారని విమర్శించారు. పరకాల పట్టణంలో కనీసం మూడు దళిత కాలనీలను అభివృద్ధి చేయలేదని వాటికి సీసీ రోడ్లు, సైడ్ కాలువలు కూడా నిర్మించలేదని తెలిపారు. శిలాఫలకాల ధ్వంసం చేసే చరిత్ర ధర్మారెడ్డి దేనని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన పరకాల పట్టణాన్ని జిల్లాల పునర్విభజన సమయంలో పరకాలను జిల్లా కేంద్రం చేయకుండా, ప్రజల వినతులను ఏమాత్రం పట్టించుకోకుండా జిల్లాల పునర్విభజన చేసే సమయంలో విహారయాత్రకు వెళ్లిన వ్యక్తి చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. గత పది ఏళ్ల పరిపాలనలో ఏ ఒక్క వ్యక్తికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని తెలిపారు. పరకాలను వ్యాపార, వాణిజ్య పరంగా దెబ్బతీసిందే ధర్మారెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ,బండి రాణి సదానందం,మార్క ఉమ రఘుపతి,నల్లెల్ల జ్యోతి అనిల్,పసుల లావణ్య రమేష్,పరకాల పట్టణ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఒంటర్ రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి,చిన్నల గొనాద్, దార్న వేణుగోపాల్,పబ్బ శ్రీనివాస్,మెరుగు శ్రీశైలం,దుబాసి వెంకటస్వామి, ఎండి జాఫర్ రిజివి,ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి,బుర్ర రాజమౌళి, పోరండ్ల వేణు,గడ్డం శివ,లక్కం వసంత శంకర్,దాసరి భిక్షపతి, మంద నాగరాజు,ఎండి అలీ,బండారి కృష్ణ,వెలదండి సురేష్,అల్లం రఘునారాయణ, నలబోల కృష్ణయ్య,ఇనుగాల రమేష్,పసుల విజయ,భద్రయ్య, కోమల,షఫీ,మచ్చ సుమన్,ఆలేటి రాజు,బొచ్చు బాబు,గోవిందా సురేష్,బొచ్చు రవి,గొట్టే రమేష్,ఉడుత సంపత్, కుంకుమేశ్వర అలయకమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు,ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమోళి,బూత్ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్ లో హోంగార్డ్ రజిత దిట్ట..



**శంకరపట్నం:జనవరి25(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**కాకి డ్రెస్ వేసుకుంటే కటువుగా ఉంటారని ప్రజలు భావిస్తారు.తెల్ల డ్రెస్ కే ప్రాముఖ్యతను ఇచ్చే ఈ రోజులలో కాకి డ్రెస్ వేసుకొని కౌన్సిలింగ్ చేసిన హోంగార్డ్ రజిత పై ప్రత్యేక కథనం...సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన కవ్వ రజిత అందరూ వ్యవసాయం చేసుకొని జీవిస్తుందని గ్రామస్తులు అనుకున్నారు.అందరి అంచనాలను ఊహించని విధంగా పోలీస్ శాఖలో చేరి హోంగార్డుగా ఎంపికయ్యారు.మౌనంగా ఉండే ఈ మహిళా పోలీస్ శాఖలో ఏం చేస్తుందని పలువురు పల్లెటూరులో అనుకునేవారు,అయితే అందరి అంచనా తలకిందులు చేస్తూ పోలీస్ శాఖలో చేరి కొద్ది రోజుల్లోనే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ,, ప్రజల మన్ననను పొందుతున్నారు.శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కవ్వ రజిత కేశవపట్నం పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ స్టేషన్కు వచ్చే బాధితుల సమస్యలను ఓర్పుగా వింటారు.కొంతమంది చదువురాని వారు స్టేషన్కు వస్తే ఫిర్యాదులను తానే రాసి అందిస్తారు.ఇటీవల కాలంలో యువతీ యువకులు ప్రేమలో పడి ప్రేమ వివాహాలు చేసుకుని పోలీసులను ఆశ్రయిస్తున్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రేమ జంటలను ముందుగా మహిళా హోంగార్డు అయిన రజితకు కౌన్సిలింగ్ నిర్వహించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఈమెకే బాధ్యతలు అప్పజెప్పుతారు.కౌన్సిలింగ్ నిర్వహిస్తూ జీవితంలో ఎదుర్కొనే సమస్యలను,చదువు ప్రాముఖ్యత, తల్లిదండ్రులు కష్టపడి పెంచిన వైనాన్ని రజిత వివరిస్తారు.. కౌన్సిలింగ్లో అమ్మాయిలకు పూర్తిగా జీవితమంటే ఏంటో వివరిస్తారు.అయినప్పటికీ కొంతమంది మొండికేసిన వారిని,స్టేషన్ హౌస్ ఆఫీసర్కు కౌన్సిలింగ్ జరిపిన వివరాలన్నీ కులంకుశంగా వివరిస్తారు..కౌన్సిలింగ్లో చదువు ప్రాముఖ్యత,జీవిత లక్ష్యం,జీవితంలో ఒడిదుడుకుల గురించి,తల్లిదండ్రులు చిన్నప్పటినుండి కష్టపడి పెంచిన వైనాన్ని వివరిస్తుంటే రజిత చేసే కౌన్సిలింగ్ ను యువతుల తరపున బంధువులు,అబ్బాయి తరపున తల్లిదండ్రులు సైతం నిజమేనంటూ ఒప్పుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటివరకు ప్రేమ వివాహాల కౌన్సిలింగే కాకుండా భార్య భర్తల కౌన్సిలింగ్ లు,అన్నం పెట్టడం లేదనీ పోలీస్ స్టేషన్కు వచ్చే అవ్వ తాతల గురించి ఓర్పుగా వింటూ పోలీస్ స్టేషన్కు వచ్చే కొడుకులు కోడళ్ళతో కౌన్సిలింగ్ నిర్వహించి అందరి మన్ననను పొందుతున్నారు. 2012 లో హోంగార్డుగా పోలీస్ శాఖలో చేరిన రజిత 2013 లో విధుల్లో చేరారు.అప్పటినుండి వివిధ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ప్రస్తుతం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో 9 సంవత్సరాలుగా హోంగార్డుగా పనిచేస్తున్నారు.కౌన్సిలింగ్ లో దిట్టైన రజితను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించి ప్రసంశించిన సందర్భాలు ఉన్నాయి.

## పాఠశాలకు బెంచీలు నోట్ బుక్కులు అందించిన అడ్వంటా సీడ్ కంపెనీ



**శంకరపట్నం:జనవరి25(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్వంటా సీడ్ కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు బెంచీలు,నోటుబుక్కులు శనివారం అందించారు.పాఠశాలకు చెందిన 85 మంది విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బెంచీలతో పాటు రాసుకునేందుకు నోటుబుక్కులను కంపెనీ ప్రతినిధులు నాగరాజు,సుమన్ అందించారు.పాఠశాలలో భద్రపరచుకునేందుకు బీరువాను అందించగా త్రాగునీటి సౌకర్యం కోసం మెట్పల్లి గ్రామానికి చెందిన సీడ్ ఆర్గనైజర్ తోటరాజు రూ. 15వేల చెక్కును హెచ్ఎం జీవన్ రెడ్డికి అందించాడు.పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందించిన సీడ్ కంపెనీ ప్రతినిధులకు హెచ్ఎం జీవన్ రెడ్డి అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం జీవన్ రెడ్డి,సీడ్ అసోసియేషన్ నాయకులు మేడుదుల రాజు,శ్రీధర్,కాటం సంపత్ రెడ్డి,గొర్ల అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో ఘనంగా 15వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25 ( మనవార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించిన సమావేశనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని మాట్లాడుతూ.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు బాధ్యతగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ జరిపించారు. కుల మత జాతి లింగ విభక్ష లేకుండా భారత రాజ్యాంగం అందించిన ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. వివిధ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ ఇతర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. ఇప్పటివరకు క్రమం తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. కొంతమంది అధికారులకు కూడా జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విద్యాచందన, లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ , న్యాయమూర్తి భానుమతి, ఆర్డీవో మధు, డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్, క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఎమ్మార్వోలు, పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ ప్రసాద్, శిరీష ఇతర జిల్లా అధికారులు అంగన్వాడీ టీచర్లు బి ఎల్ వో లు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి..



**-కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్..**

**మల్కాజ్గిరి జిల్లా జనవరి 25 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటాపురం డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు కోసం దరఖాస్తు చేసిన 5,000 వేల మంది దరఖాస్తుచేసుకున్న.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అల్వాల్ డిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులు నారాయణ మరియు డివిజన్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సిపిఎం (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య ఆకస్మిక మరణం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, సిపిఎం (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా - మార్క్సిస్ట్) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య .హార్ట్ స్ట్రోక్ కారణంగా కన్నుమూశారు. ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.కాసాని ఐలయ్య గారు సుదీర్ఘ కాలంగా సిపిఎం పార్టీలో విశేష సేవలు అందించారు. కార్మికులు, రైతుల హక్కుల కోసం పాటుపడుతూ ప్రజా ఉద్యమాల్లో ముందు వరుసలో ఉండే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. రాజకీయంగా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి పట్టించుకోవడంతో పాటు, సామాజిక కార్యకలాపాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారు.అయన మృతితో కొత్తగూడెం, సుజాతనగర్ పరిసర ప్రాంతాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. పార్టీ సభ్యులు, అనుచరులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకొని ఆయనకు నివాళులర్పిస్తున్నారు.అంత్యక్రియలు (జనవరి 26) సుజాతనగర్ లో జరగనున్నాయి. పార్టీ నాయకులు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు అంత్యక్రియలకు హాజరై ఆయనకు తుది వీడ్కోలు పలుకవలసిందిగా పార్టీ విజ్ఞప్తి చేసింది.కాసాని ఐలయ్య గారి ఆకస్మిక మృతికి సిపిఎం పార్టీ, ఇతర రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు సంతాపం వ్యక్తం చేశాయి.

## సింగభూపాలెం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇచ్చినసిపిఎం

# పార్టీ మండల కార్యదర్శి, కాత్రేవుల తిరుపతిరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25(మన వార్తా ప్రతినిధి)**

కాత్రేవులతిరుపతి మాట్లాడుతూ లిఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దాంట్లో అవకతవకలు జరిగాయని.అట్ల కాకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఉపాధి హామీ పని చేసిన వారందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని గ్రామసభలో పేర్లు రాని వారందరి దరఖాస్తులు అందర్నీ పరిశీలించి ఆ లిస్టులో చేర్చాలని. సింగభూపాలెం పంచాయతీ కార్యదర్శి రహీం గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముఖ్యం వెంకయ్య పార్టీ సభ్యులు చేతుల సుందర్ రావు బడుగుల శివ కాకటి ఆంధ్రయ నాగేశ్వరరావు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుండె ధైర్యానికి చిరునామా పరిటాల..




**నిజాంపేట్, జనవరి 25(మన వార్త ప్రతినిధి రాజు)**నిజాంపేటలో ఘనంగా పరిటాల వర్ధంతి వేడుకలు.పరిటాల రవి వ్యక్తి కాదు వ్యవస్థ అని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్ అన్నారు.నిజాంపేట్ వీఎస్ హోమ్స్ గ్రౌండ్లో పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి పరిటాల అని, ఆయన అడుగు జాడల్లో నేటి తరం నేతలు పయనించాలన్నారు. పరిటాల జీవితం ఎత్తుపల్లాలలో కొనసాగినా చివరి వరకు నమ్ముకున్నవారికి అండగా నిలవడమే కాకుండా వారికోసం ఎంతవరకైనా వెళ్ళేవాడన్నారు. కొంతమంది మాత్రమే చరిత్రలో అజరామంగా నిలిచిపోతారని, అలాంటి మహనీయుల్లో పరిటాల ముందు వరుసలో ఉంటారన్నారు. రాజకీయాల్లో మంత్రిగా పనిచేసిన సందర్భంలో కూడా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగి చివరకు కుటిల రాజకీయ నాయకుల పన్నాగాలతో జీవితం త్యాగం చేశాడన్నారు. ప్రతి యేటా నిజాంపేట యూత్ అసోసియేషన్ సభ్యులు పరిటాల రవిని గుర్తు చేసుకోవడం అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బడుగు వర్గాలకు న్యాయం చేయడంలో పరిటాల ముందుండేవారని కొనియాడారు. పరిటాల బాటలో ఈ ప్రాంతవాసులు పయనించి పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు.తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాం మాట్లాడుతూ పరిటాల అంటే ఒక బ్రాండ్ అని ప్రతి తెలుగు వ్యక్తి అంగీకరించి తీరుతాడన్నారు. ధైర్య సాహసాలతో ముందుకు నడిచిన పరిటాల నమ్ముకున్న వారికోసం తెగించి పోరాడేవారన్నారు. తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఎదిగినా సామాన్య ప్రజానీకం సమస్యల పట్ల ఎపుడూ మరవలేదన్నారు. డాక్టర్ లీడర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మనిషి సన్నగా ఉన్నా గుండె ధైర్యంతో ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పుట్టించేవాడన్నారు. తెలుగువారు గర్వంచే ఎన్టీఆర్ అడుగు జాడల్లో పరిటాల పయనించాడన్నారు. హైదర్నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవారి కోసం పరితపించే పరిటాల జీవితం తమలాంటి నేతలకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. కాసాని వీరేష్ మాట్లాడుతూ పరిటాల చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పరిటాల యూత్ అసోసియేషన్ సభ్యులు గుంటుపల్లి వంశీకృష్ణ, చుండూరి అనంతయ్య చౌదరి, నేలపాటి కరుణాకర్రావు,కోటపాటి రమేష్, మక్కెన వెంకటరావు, అడుసుమల్లి శశి,కాకాని ఆంజనేయులు, రావూరి మౌలేశ్వరరావు, వల్లూరి సత్యప్రసాద్, గడికోట ఫణీంద్ర, అక్కినేని సుధాకర్,వలేటి కోటి, కొలికినేని శాండ్ శివ, మోరంపూడి రామక్రిష్ణ చౌదరి, సాదినేని సత్యక్రిష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శివరామ్ మిత్రమండలి సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతిని ఆవిష్కరించిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి



**వేములవాడ జనవరి 25 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )** వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో ఈనెల 28 నుండి జరిగే శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శనివారం వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముందుగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డిని రాజన్న కండువా కప్పి సన్మానించారు.రెండు రోజులపాటు జరిగే శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి జాతరకు రావలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రొండి లక్ష్మణ్, బండి కొండయ్య, గుంటి కొమురయ్య, శెట్టి పెల్లి శ్రీకాంత్, బండి రజనీకాంత్, దయ్యాల అంజయ్య,వేముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్యపల్లి దుబ్బ రాజేశ్వరస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ...



**వేములవాడ జనవరి 25 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )** వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి జాతర పోస్టర్ ను శనివారం వేములవాడ రూరల్ ఎస్సై మారుతి ఆవిష్కరించారు. ఈనెల 28 న మాఘ అమావాస్య రోజున శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు,ఈనెల 29 బుధవారం రోజున ఉదయం 4 గంటలకు శ్రీ శివ కళ్యాణం, రథోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో వేములవాడ, పరిసర ప్రాంతాల ప్రజలు,భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్పతి, రొండి లక్ష్మణ్,వేముల వెంకటేష్, శెట్టిపల్లి శ్రీకాంత్,కొమురయ్య, తదితరులు ఉన్నారు.

## నాగయ్యపల్లి దుబ్బ రాజేశ్వరస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ...



**వేములవాడ జనవరి 25 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )** వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి జాతర పోస్టర్ ను శనివారం వేములవాడ రూరల్ ఎస్సై మారుతి ఆవిష్కరించారు. ఈనెల 28 న మాఘ అమావాస్య రోజున శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు,ఈనెల 29 బుధవారం రోజున ఉదయం 4 గంటలకు శ్రీ శివ కళ్యాణం, రథోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో వేములవాడ, పరిసర ప్రాంతాల ప్రజలు,భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్పతి, రొండి లక్ష్మణ్,వేముల వెంకటేష్, శెట్టిపల్లి శ్రీకాంత్,కొమురయ్య, తదితరులు ఉన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్



**కల్వకుర్తి.జనవరి 25 మనవార్త ప్రతినిధి**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును రాజ్యాంగ బద్ధంగా డా. బి ఆర్ అంబేద్కర్ కలిపించారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి , బడుగు బలహీన వర్గాల అభ్యతున్నతికి అంబేద్కర్ పాటుపడ్డారని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తామని అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ నేతలకు ఇస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేరిట ఇల్లు భూమి లేని వారికి, ప్లాటు ఉన్న పెదలందరికి ఇవ్వకుండా కాలక్షేపాపం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం కాంగ్రెస్ ఆడుతున్న నాటకమని అన్నారు. గ్రామ సభలు అని నిర్వహించి పోలీసుల ఆధీనంలో ప్రజలను బంధించి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని దీనిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అర్హులైనప్పటికి కేవలం 20 శాతం మందికే అప్లికేషను తీసుకున్నారని అవి కూడా ఇస్తారో లేదో తెలియదని కాంగ్రెస్ కాలక్షేపం చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి మండలానికి ఒక్కొక్క గ్రామానికి పైలెట్ ప్రాజెక్ట్ గా మంజూరు చేస్తానని చెప్పడంలోనే ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు రైతు బంధు ఇవ్వకుండా ఒక్కో ఎకరానికి 17500 బాకీ ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ ఎంపీటీసీ లు లచ్చిరామ్ నాయక్, చంద్రమౌళి, విజయడైరీ బి.ఎం.సి. మాజీ చైర్మన్ గుర్క కృష్ణయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు గంప శ్రీను, కడారి రామకృష్ణ, లయక్ అలీ, జోగు వీరన్న, కంబాల పల్లి అంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపాఠం పెట్టి జాతీయ జండాను ఆవిష్కరించాలి



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 25 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని**: గణతంత్ర దినోత్సవం రోజు బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ చిత్రపటంతో పాటు జాతీయ మువ్వెన్నాల జండాను ఎగురవేయాలి.సి.యల్.యాదగిరి ప్రధాన కార్యదర్శి అణగారిన ప్రజల హక్కుల పోరా ట కమిటి.జనవరి 26న మన భారత దేశ రాజ్యాంగాన్ని అమలు చేసిన పరచిన రోజును పురస్కరించు కొని 76వ గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ చిత్రపాఠం పెట్టి జాతీయ జండాను ఆవిష్కరణ చేయాలని గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనకకళా మండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సం ఘాలు ప్రజలకుపిలుపునిస్తున్నాయి. అలాగే ప్రభుత్వ కార్యాలయల్లో ప్రైవేట్ స్కూల్లాల్లో చేసే ప్రార్థన స్థానంలో అంబేద్కర్ రాజ్యాంగ పిటికను చదవించి ప్రతిజ్ఞచేయించాలాని అన్ని కార్యాలయాలు, పాఠశాలతో పాటు అన్ని సంస్థలల్లో అంబేద్కర్ ఫొటో తప్పని సరిగా పెట్టాలన్నారు.జనవరి 26న జరుగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాజ్యాంగం గురించి ఉపన్యాసంలో వివరంగా విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని అన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభ లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**జనవరి25బీ వరంగల్ రూరల్బీ సంగెం మండలం (మన వార్త ప్రతినిధి రమేష్)**
రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజా పాలనను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం సంగెం మండలం వెంకటాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పంపిణి కార్యక్రమం పై ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలే పాలకులు– ఇది ప్రజా పాలన ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రావడంహొ జరుగుతుందని, అదేవిధంగా రేషన్ కార్డు లేనివారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలుగా పథకం వర్తిస్తుందని వారు తెలిపారు. ప్రజా పాలనలో, కులగన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని సూచించారు.రైతు పండించే పంటకు రైతు భరోసా వర్తిస్తుందని,గుట్టలు షెడ్లు, బీడు భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

## జిల్లాలో రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్ లపై నిరంతరం నిఘా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు



**–పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.....**

**వేములవాడ జనవరి 25 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**శనివారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు ,సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద,అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ లు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,ఎస్.ఐ లు రమేష్, మారుతి,పృథ్వీందర్ గౌడ్,అంజయ్య, అశోక్, ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మేరు సంఘం- 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ



**–మేరు కులస్తుల సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటా మంత్రి శ్రీమతి కొండా సురేఖ.....**

**వేములవాడ జనవరి 25 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )** మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీ పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేరు సంఘం, వరంగల్ జిల్లా– 2025 క్యాలెండర్ ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ..... మేరు కులస్తుల సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుటకు సహాయపడతానని,మేరు కులస్తులకు ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లలో, రేషన్ కార్డులలో న్యాయం చేస్తానని, వారు టైలర్ పని చేసుకుంటూ కులవృత్తిపై జీవనం సాగిస్తున్నారని, నిరుపేద మేరు కులస్తులకు పెద్ద మేకర్, జుకి కుట్టు మిషన్లను అందిస్తానని, స్కూల్ యూనిఫామ్ కుట్టు పని ప్రభుత్వ పరంగా వారికి వచ్చే విధంగా కృషి చేస్తానని, అలాగే వరంగల్ రంగసాయి పేటలో మేరు కులస్తుల ఆధీనంలో ఉన్న స్మశాన వాటిక స్థలంలో మేరు కులస్తులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ ను 50 లక్షల రూపాయలతో మంజూరు చేసి,భవనం నిర్మిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు, ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్, భోలకొండ రవితేజ,గూడూరు బాలాజీ, కర్నె రవీందర్,జిల్లా లీగల్ అడ్వైసర్ రాయబారపు బిక్షపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ లక్ష్మీ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాళ్ల దయాకర్, వరంగల్ పట్టణ అధ్యక్షులు వోడపల్లి వీరన్న, వరంగల్ మండల అధ్యక్షుడు సోమ మధు, ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు పొడిశెట్టి సుధాకర్, జిల్లా నాయకులు సోమ శివకుమార్, ఓడపల్లి చక్రపాణి, ఓడపల్లి గోవర్ధన్ , కీర్తి రాజేంద్రప్రసాద్, గూడూరు సతీష్ , సోమ అశోక్,గట్ల శ్రీనివాస్, గట్ల సతీష్ ,గట్ల వాసు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ లో విలీన శాత్రాజుపల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతి



**–గ్రామ ప్రజల అభిప్రాయమే కీలకం అని క్లారిటీ ఇచ్చిన ప్రభుత్వ విప్..**

**–ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు లేవనిచెప్పగానే తక్షణమే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వ విప్...**

**–కృతజ్ఞతలు తెలిపిన మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడిసె మనోజ్ కుమార్...**

**వేములవాడ జనవరి 25 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )** శనివారం రోజున వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారభం నిమిత్తం విచ్చేసిన శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు. మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును కలిసి ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు లేవని మరియు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి కేంద్రాలకు నిధులు కేటాయించాలని కోరగానే తక్షణమే స్పందించి మరుగుదొడ్లు నిర్మించాలని మరియు అంగన్వాడి కేంద్రాలకు నిధులు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వ విప్. శాత్రాజుపల్లిని తిరిగి గ్రామపంచాయతీ చేయాలనే అంశాన్ని గ్రామ ప్రజల అభిప్రాయ మేరకు చేస్తానని తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడిసె మనోజ్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ లో విలీన గ్రామమైన శాతరాజుపల్లిని తిరిగి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడానికి సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ప్రజలందరు ఏకతాటిపై ఉండి గ్రామపంచాయతీ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, గుడిసె దాసు, గుడిసె పురుషోత్తం, గుడిసె కొమురయ్య, ఇబ్రహీం, హకీం, సామనపల్లి జీవన్, పాశం కిషన్, సామనపల్లి యువన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**గంభీరావుపేట జనవరి 25 మన వార్త( ప్రతినిధి )**

గంజాయి అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో నిఘా వేయాగా నాగంపేట కమాన్ వద్ద ఒక వ్యక్తి బస్సులో వచ్చి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులో తీసుకొని విచారించగా అతని వద్ద 110 గ్రాముల గంజాయి దొరికినవి అతనిని విచారించగా అతని పేరు కల్లపల్లి శ్రీనివాస్ రాజయ్య ,ఏజీ 24 గ్రామం ముప్పిడిపల్లి , గంగాధర మండలం కరీంనగర్ జిల్లా, గత నెల రోజుల క్రితం బల్లార్షా మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి అందులో కొంచెం తను తాగి మిగిలిన గంజాయిని అధిక అధిక ధర కు అమ్మడానికై ఇక్కడకు వచ్చినానని తెలిపినాడు. పంచుల సమక్షంలో గంజాయిని సీజ్ చేసి ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపనైనది.మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ హెచ్చరించారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి ,క్యాలెండర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట జనవరి 25 మనవార్త ,(ప్రతినిధి )**

గౌరవ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వారిచే ఆవిష్కరణ చేయబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్ట విధి విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కార్మికుల సంక్షేమం, గీత కార్మికుల సమస్యలు, గౌడ్ అన్నలు ఎదుర్కొంటున్న పలు అంశాలపై వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పూదరి రాజు గౌడ్, రాష్ట్ర నాయకులు చంద్రం దుర్గా గౌడ్ వివిధ జిల్లాల అధ్యక్షులు నాయకులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**-ఆలేరు శాననసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్ల చివరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను సమావేశంలో ప్రవేశపెట్టారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో పలు సమస్యలను మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వాటిని అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వాటర్ సమస్య , పారిశుధ్యం పైన ఎప్పటికప్పుడు సందర్శించడం తోపాటు సమస్యలు పరిష్కరించాలన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మూడవ వార్డులో గుంతను పూడ్చివేయాలని అధికారులకు సూచించారు. తదుపరి కార్యచరణ వసతుల కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో వచ్చే ఎలక్షన్స్ వరకు ఇప్పుడున్న కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి అనుసంధానమైన పాతగుట్ట , యాదగిరిపల్లి గ్రామాలు అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.యాదగిరిగుట్ట ప్రాంతంలోని మూడు చెరువులను నింపడం , ఎండాకాలం నీళ్ల ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ కోసం. 210 కోట్ల తో నూతంగా పైప్ లైన్ వేయడం ద్వారా మర్చి ఏప్రిల్ వరకు నీళ్లు వస్తాయన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ నూతన భవన నిర్మాణం చేపట్టబోతున్నమన్నారు. గాంధీ నగర్ నుండి యాదగిరిపల్లి వరకు రోడ్డు నిర్మాణం అవుతుందన్నారు. 26 జనవరి సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు , రేషన్ కార్డులు , ఆత్మీయ భరోసా , రైతు భరోసా పథకాలను ప్రతి మండలంలో ఒక గ్రామాన్నికి ఎంపిక చేసి యూనిట్ గా పథకాలను అందజేస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్లు కట్టడాలపై చర్యలు తీసుకోవాలి...



**-మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపాలిటీ పరిధిలో అక్రమ అల్లి లేఅవుట్లపై అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపాల్ భువనగిరి మున్సిపల్ కమిషనర్ , సిడిఎంఏ , లకు 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి , మాజీ మున్సిపల్ చైర్మన్ కొలుపుల కమలాకర్ లతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెగ్మా ప్రాపర్టీస్ సర్వేనెంబర్ 117/ఏ1 , 177/ ఏ2 , 117/ ఏ3 , తీనం చెరువు గుట్ట ఎరియ , తమ్మినేని శ్రీకాంత్ రెడ్డి సర్వేనెంబర్ 87 గాంధీ నగర్ బోత్తల , ప్రెగ్మా సెంట్రల్ పార్క్ రిజిస్టర్ పేరు చాడ పద్మాకర్ రెడ్డి , చాడ వెంకటరెడ్డి సర్వేనెంబర్ 8 లోని ప్లాట్లు 213 , 216 , 217 , 218 , 219 తీనం చెరువు నుండి కోష గుట్ట వరకు గల ఎరియ , 220 బాగాయత్ ఎరియ , సర్వే నెంబర్ 6 ప్లాట్లు 8 , 9 , 10 మరియు సర్వే నెంబర్ 11లో ప్లాట్లు ఇట్టి సర్వే నెంబర్లు యందు ప్రభుత్వ భూములు బఫర్ జోన్ లో నాలాలో అక్రమ లేఅవుట్లు చేస్తు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. అలాగే సర్వేనెంబర్ 3 లో 25 , 33 , 35 నెక్సస్ ఈ లైట్ రిజిస్టర్ బై పి. కృష్ణ పైన తెల్చిన అక్రమ వెంచర్లు , హెచ్ఎండిఏ నియమనిబంధనలు నామ్స్ కు వ్యతిరేకంగా వెంచర్లు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మండలం పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..



**-అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శనివారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అర్హులందరికీ ఈ సంక్షేమ పథకాలు అంది ఎలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా,మార్గదర్శకాలు అనుకూలంగా చుడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి పై చదువుల కోసం 20000 ఆర్థిక సహాయం చేస్తున్న ఉప్పల వెంకటేష్



**జనవరి 25 మన వార్త ప్రతినిధి**

**-నా ఊపిరి ఉన్నంతవరకు సహాయాలు చేస్తా. ..**

**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేతఉప్పల వెంకటేష్...**

తలకొండపల్లి మాజీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎంతో మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పై చదువుల కోసం ఆర్థిక సహాయాలు చేస్తున్నారు అందులో భాగంగా ఈరోజుఆడబిడ్డ ఉన్నత విద్య కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ నిరుపేద విద్యార్థిని కి20000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.పూర్తి వివరాలకు వెళ్తే కల్వకుర్తి పట్టణంలో నివాసముంటున్న కేరళ రాష్ట్రానికి చెందిన నిరుపేద యువతి జూన జాన్సన్ డాటర్ ఆఫ్ కామినేని మహేష్ చదువు పైన ఆసక్తితో ఎయిర్ ఫోర్స్ చదువలని కోరికతో ఆర్థిక స్థోమత లేకపోవడంతో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా ఉప్పలవెంకటేష్ వెంటనే స్పందించి జూన జాన్సన్ అమ్మాయి విద్య కోసం 20,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. విద్యార్థిని తరఫున వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకోవడానికి తమకు సహాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశ ప్రజలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓటును వజ్రాయుధంగా అందించారు



**-బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్..**

**జనవరి జనవరి 25 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ తరపున దేశ ప్రజలకు జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా వయోజనులైన దేశ ప్రజలందరికీ ఓటు అనే ఆయుధాన్ని అందించడం కోసం 1931 రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేద్కర్ గారు ప్రసంగిస్తూ (పోరాడి) ప్రజాస్వామ్యంలో జీవిస్తున్న దేశ ప్రజలకు ఓటు అనే ఆయుధాన్ని అందించి దేశ భవిష్యత్తును మార్చుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు, 18 సంవత్సరాలు నిండిన దేశ పౌరులందరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేదురి రాజు, లక్కే సాగర్, అల్వాల రాము, పొత్తూరు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం..



**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**

**ఇల్లంతకుంట జనవరి: 25 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు.ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు.ప్రజలను చైతన్యం చేయడం,వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ మురళి కృష్ణ,ఆర్.ఐ లు మధుకర్,రమేష్,సి.ఐ మధుకర్,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి సమాజ నిర్మాణానికి బుద్ధ విహార్ లు నిలయం





**జహీరాబాద్, జనవరి 25 (మన వార్తా):**

జహీరాబాద్ మండల పరిది భూచనెల్లి సారనాథ్ బుద్ధ విహార్ ను, తెలంగాణ సరిహద్దులో ఉన్న మన్నా ఎక్కెల్లి బుద్ధ విహార్ ను లతా రాజా ఫౌండేషన్ అధ్యక్షులు కేకే రాజా సందర్శించారు. ఈ సందర్భంగా బంతోజీ లు రేవంత్, ధమ్మపాల్ లు బుద్ధ విహార్ లో ప్రత్యేక పూజలు చేశారు. సందర్శకులతో త్రిసరణ, పంచశీల ప్రార్థనలు చేయించారు. అనంతరం కేకే రాజా మాట్లాడుతూ మానవ శాంతి సమాజ నిర్మాణానికి బుద్ధ విహార్ లు పునాదిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి సిద్దోజీ, గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు బి శ్యాం, దళిత నాయకులు అనీల్ భేల్దర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు బాలరాజు, రవి, నాయకులు జనార్ధన్, సారనాథ్ బుధ విహార్ కమిటి సుభాష్ సభ్యులు, బక్కప్ప, దశరథ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ నాయకులు తోడు దొంగలు...



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బిజెపి , బిఆర్ఎస్ రెండు పార్టీల నాయకులు తోడు దొంగలు అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి , రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగానే గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం చేసింది..మీ పార్టీలే కాదా అని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి గెజిట్ ఇచ్చి ఇక్కడి రైతులను ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులరా ధర్నాలు ఇక్కడ చేయడం కాదు..మీరు ఢిల్లీలో చేయండి. ఢిల్లీలో చేసి ట్రిబుల్ ఆర్ భూ బాధితుల అలైన్మెంట్ మార్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. కిషన్ రెడ్డి నువ్వు మోడీ దగ్గరకు వెళ్లి ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఎందుకు మార్పించడం లేదని ఆయన ప్రశ్నించారు. బిజెపి , బిఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగల పార్టీలే అన్నారు. మీ హయాంలో జరిగిన సంఘటనలు ఇవి కదా...మరి మీరు ఎందుకు పట్టించుకోలేదు..రైతులకు ఇప్పుడు అండగా ఉన్నామంటున్నారు. అప్పుడు అధికారం కోసమే నువ్వు బాధిత రైతులపై కపట ప్రేమ చూపించారు. 2023 ఆగస్టు నెలలోనే త్రీడీ గెజిట్ పూర్తయిందన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే ట్రిబుల్ ఆర్ బాధితులను రోడ్లుపైకి ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. అలైన్మెంట్ మార్చే పరిధి మాది కాదని , అది కేవలం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే మార్చే అధికారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ట్రిబుల్ ఆర్ వల్లనే బాధితుల కుటుంబాలలో గతంలో ఇద్దరు రైతులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు యూత్ విభాగ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం...



**హానుమకొండ జిల్లా జనవరి 25(మనవార్త ప్రతినిధి):**ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది కాబట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ గా నమోదు కావాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అభిప్రాయపడినారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ శేషు మాట్లాడుతూ యువ ఓటర్లను ఓటు నమోదు చేసుకోవడానికి ఓటు నమోదు శాతాన్ని పెంచటానికి భారత ప్రభుత్వం 2011 జనవరి 25 నుండి జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేసినారు. యువతరం పెద్ద ఎత్తున ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఓటు నమోదు చేసుకున్న వారు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది మంచి నాయకులు ఎన్నుకోబడతారని అభిప్రాయబడినారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో లోక్ సభ ఎన్నికలలో సగటున దేశవ్యాప్తంగా 65 శాతం కూడా ఓటు నమోదు కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటును మించి ఏమీ లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ నీ బలపరుస్తూ యువత పెద్ద ఎత్తున ఓటు నమోదు చేసుకొని మంచి నాయకులను ఎన్నుకోవాలని అభిప్రాయించారు.

## బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి



**జనవరి 25 మన వార్త ప్రతినిధి** అమనగల్లు మండలం శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దయ్యాల బోడు తాండకు కత్వా వాగు వంతెన నుంచి దయ్యాల బోడు తాండ వరకు సుమారు 500 మీటర్ల దూరం వరకు బీటీ రోడ్డు లేక గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో తాండ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మా గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి దయ్యాల బోడు తాండకు బీటీ రోడ్డు మంజూరు చేస్తానని చెప్పి అక్కడే వున్న డి.ఈ. కి బీటీ రోడ్డు విషయాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ రాజు నాయక్ గ్రామ యూవజన నాయకులు శ్రీను నాయక్. నవీన్ నాయక్. రాజేష్ నాయక్. విజయ్ నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక 10000 సాయం



**కల్వకుర్తి జనవరి 25 మనవార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గురిగళ్ళ శేఖర్ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శేఖర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. తదుపరి కడ్తాల్ గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కుమార్తె దీపిక గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగాలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న కృష్ణయ్యను పరామర్శించి, వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ 10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ సర్పంచులు లక్ష్మి నరసింహారెడ్డి హరిచంద్ నాయక్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ నాయకులు రామచంద్రయ్య వెంకటేష్ పాండు మహేష్ అంజి శ్రీకాంత్ రాజు కర్ణాకర్ సత్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట త్రిబుల్ ఆర్ రైతులు మహా ధర్నా....




**-తీవ్ర ఉద్రిక్తత నడుమ పోలీసుల వలయాన్ని దాటేందుకు ప్రయత్నించిన త్రిబుల్ ఆర్ రైతులు...**

**-రైతులను అడ్డుకున్న పోలీసులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టబోయే ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో పోలీసులు భారీ గేట్లను ఏర్పాటు చేశారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల మహా ధర్నాకు బిజెపి , బిఆర్ఎస్ నేతలు మద్దతు తెలిపారు. బిజెపి నాయకులు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ , భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కలెక్టరేట్ ముట్టడికి ఆయా పార్టీల నాయకులతో కలిసి ముట్టడించడానికి రావడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కలెక్టరేట్ లోపలికి పోలీసులు ఏర్పాటుచేసిన వలయాన్ని దాటుకొని వెళ్లేందుకు త్రిబుల్ ఆర్ రైతులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన నిర్వాసితులతో కలిసి హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై ఆర గంట పాటు బైఠాయించారు. దానితో జాతీయ రహదారి రెండు వైపులా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. అధికారులు పోలీసు యంత్రాంగం వారిని అక్కడ నుండి పంపించి వేసిన అనంతరం రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ శాసనసభ్యులు శేఖర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. ప్రియాంక గాంధీతో బహిరంగ సభలో హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సరికాదన్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మారుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ భూ నిర్వాసితులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గూడూరు నారాయణరెడ్డి , పాశం భాస్కర్ , బిఆర్ఎస్ నాయకులు పైల శేఖర్ రెడ్డి , భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్ , బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , నాయకులు , కార్యకర్తలు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి ఆర్ ఎల్లాపూర్ పాఠశాల విద్యార్థులు నిత్యావసర సరుకుల పంపిణి



**హసన్ పర్తి జనవరి 25(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం 65 వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఎస్ పి ఆర్ స్కూల్లో పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు శనివారం హనుమకొండ లో గల అతిథి దివ్యాంగుల ఆశ్రమం మరియు లార్డు వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించి వారి యొక్క ప్రేమ సమాచారాన్ని తెలుసుకొని వారికి నిత్య ఉపయుక్త కరమైన సుమారు 50 వేల విలువైన వస్తువులు బియ్యం నిత్యవసర వస్తువులు మరియు ఇతర సామాగ్రిని పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్మోహన్ ఆశ్రమ నిర్వాహకులైన సుజాతకు అందజేయడం జరిగింది పాఠశాల డైరెక్టర్ జహన్ జగన్మోహన్ మాట్లాడుతూ నేటి సమాజంలో స్వార్థం పెరుగుతున్న తరుణంలో ఆశ్రమాన్ని స్థాపించి మానసిక స్థితి సరిగా లేని పిల్లలను చేరదీసి నిస్వార్థ దృక్పథంతో వారి బాగోగులను చూడటం ద్వారా చాలా అభినందనీయం నేటి విద్యార్థులు రేపటి తరాన్ని తీర్చిదిద్ది సమాజంలో బాధ్యతగా మెలుగుతూ చదువుతో పాటు పరోపకార గుణాన్ని చిన్నతనం నుండి కలిగి ఉండాలని తల్లి దండ్రుల పట్ల పెద్దల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించు కోవాలన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి రావు మాట్లాడుతూ అనాథలను మానవత్వం తో ఆదుకోవడానికి సమాజంలో దాతృత్వం గల వ్యక్తులు ముందుకు రావాలని అన్నారు తమ పాఠశాల విద్యార్థులు చిన్నతనం నుండి సేవ, దయ, గుణం అలవర్చుకొని వారి ప్యాకెట్ మనీ నుండి కొంత డబ్బులను ఇచ్చి ఇలాంటి ఊదారతను చాటుకున్నందుకు విద్యార్థులను అభినందించారు. అనంతరం హనుమకొండ లో గల లార్డు వృద్ధాశ్రమాన్ని సందర్శించి పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ ఆశ్రమ నిర్వాహకులు అయినా నారగని నరేష్ గౌడ్ ను అభినందిస్తూ ఆశ్రమానికి అవసరమైన బియ్యం నిత్యవసర వస్తువులు ఎలక్ట్రిక్ స్టవ్ మరియు పాత్రలు ఇతర సామాగ్రిని అందించారు పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను అనాథలుగా మార్చుకోకూడదని ముఖ్యంగా పిల్లలు దగ్గర ఉండి చూసుకోవాలని పిల్లల్లో తల్లిదండ్రుల పట్ల వృద్ధుల పట్ల గౌరవభావం ప్రేమానురాగాలు కలిగి ఉండాలని పెద్దలు లేనిదే పిల్లల జీవన సాఫల్యం సంతృప్తికరం మనుగడ సాధ్యం కాదని పెద్దలను వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత పెద్దలకు కావలసిన మానసిక ప్రశాంతత మరియు సమయానికి కావలసిన కనీస అవసరాలను నెరవేర్చడం చివరి దశలో ప్రశాంతమైన జీవనాన్ని కోరుకోవడం జీవితాంతం తమ పిల్లలకు అవిశ్రాంతంగా పోరాటం చేసి చివర్లో ఆ పిల్లలే తల్లిదండ్రులను అనాథలుగా చేయకూడదని తెలుపుతూ ఇలాంటి ఉదారత కార్యక్రమాన్ని పిల్లల్లో ప్రోత్సహించి వారిని కార్యక్రమంలో భాగస్వాములుగా చేసిన పాఠశాల తెలుగు ఉపాధ్యాయులైన గుండు రాజబాబు, కట్కూరి వెంకట్ రెడ్డి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విజయంలో ఓటర్లే కీలకం




**-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి...**

**హనుమకొండ జిల్లా జనవరి25(మనవార్త ప్రతినిధి):** ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ల భాగస్వామ్యం కీలకం అని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముఖ్యోద్దేశం 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేవిధంగా కృషి చేస్తుందన్నారు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, మరెక్కడా లేనంత మంది ఓటర్లు మన దేశంలో ఉన్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయంటే ఓటర్లే అందుకు కారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతం లో ఓటింగ్ శాతం అధికంగా నమోదవుతుందని, కానీ పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతుందన్నారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ఓటర్లు వినియోగించుకొనే విధంగా సమాజంలో చైతన్యం రావాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ఓటర్లుగా తాము తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా నూతనంగా ఓటు హక్కు వచ్చిన ఓటర్లు, సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన, తదితర కార్యక్రమాలను నిర్వహించిన వివిధ శాఖల అధికారులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డాక్టర్ నారాయణ, రాథోడ్ రమేష్, డీటీవో శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యామ్ సుందర్, నాగవెల్లి రజినీకాంత్ ఎండీ నేహాల్, ప్రవీణ్ కుమార్, ఎస్డీ. ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ ఎల్ పి ఏ క్యాలెండర్ ఆవిష్కరణ





**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ ఎల్ పి ఏ కన్వీనర్ జే గోపికృష్ణ...**

25-1-2025 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఐ ఎల్ పి ఏ క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ నీ ఉద్దేశిస్తూ కలెక్టర్ మహాత్మ పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల ఆలోచనతో ఈ సంఘం నడవడం గొప్ప విషయమని సమాజంలో సమానత్వమే ప్రతిపాదికగా ఎప్పటికీ ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు . ఐ ఎల్ పి ఏ జిల్లా కన్వీనర్,సీనియర్ న్యాయవాదులు జే గోపికృష్ణ, వివి సుధాకర్ రావు, బండ్ల రాజశేఖర్, నరసింహోజు నరసింహచారి మహిళా న్యాయవాది భానుప్రియ మాట్లాడుతూ సమాజంలో అవకాశాలు ప్రజలందరికీ సమస్థాయిలో దక్కాలని, కులం మతం ప్రాంతం జెండర్ డిస్క్రిమినేషన్ కారణంగా ఏ ఒక్కరూ అవకాశాలు దక్కకుండా ఉండాలని అందుకొరకే ఐ ఎల్ పి ఏ పోరాటాలు కొనసాగిస్తుందని, రాజ్యాంగ రక్షణ దేయంగా ఐ ఎల్ పి ఏ పాటుపడుతుందని, ప్రతి వర్గానికి లీగల్ నాలెడ్జ్ అందుబాటులోకి వచ్చే విధంగా ఐ ఎల్ పి ఏ 300 రోజులు ఆన్లైన్ ద్వారా ఫ్రీగా లీగల్ క్లాసెస్ అందిస్తుందని భవిష్యత్తులో ఓబీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ బిడ్డలు ఒక్కతాటి మీదికి రావాలని, ఐక్యంగా సమాన అవకాశాలు దక్కించుకునే దాంట్లో అందరము పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిస్తూ శూద్ర సమాజంలో ఉన్న సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఐ ఎల్ పి ఏ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యెర్రా కామేష్, ఎర్రపాటి కృష్ణ, మహిళా న్యాయవాది షాజహాన్ పర్వీన్, కట్టకోజుల నాగేశ్వరరావు, కర్ణకంటి శ్రీధర్, లక్కినేని వెంకట దుర్గారావు, మారపాక రమేష్ కుమార్, యాస యుగంధర్, అంకుష్ పాషా , శ్రీరాముల రవి, రామారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి..

**జమ్మికుంట, జనవరి 25( మన వార్త ప్రతినిధి)**:కాంగ్రెసు పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని, అధైర్య పడవద్దని కాంగ్రెసు పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. జమ్మికుంట పట్టణంలోని ఓ ఫ్యాంక్షన్ హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రణవ్ మాట్లాడారు. ముందుగా మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి వాటి అమలుకు కృషి చేయాలన్నారు. పదవీ లేకపోయినా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకే గ్రామ సభలు నిర్వహించామని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చూసి ఓర్వలేని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వీధి రౌడీ లాగా ప్రవర్తించి హుజురాబాద్ పరువు తీస్తున్నాడని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పదవీ లేకపోయినా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకే గ్రామ సభలు నిర్వహించామని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చూసి ఓర్వలేని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు ఒక్కరోజు కూడా ఇలాంటి గ్రామసభలు గ్రామాల్లో నిర్వహించలేదని, నిర్వహించకపోగా తమ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని ఓర్వలేకనే చిల్లర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్ల పాటు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వీధి రౌడీ లాగా ప్రవర్తించి హుజురాబాద్ పరువు తీస్తున్నాడని, ఇకపై కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. మరోవైపు గ్రామ సభల్లో ప్రజలే ఎమ్మెల్యేను స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్, దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని త్వరలోనే జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల మహాసభ..



**హుజురాబాద్, జనవరి 25( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న మంగళవారం హైదరాబాద్ లో డీ జరిగే 11వ రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ లో శనివారం మహాసభ కరపత్రను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం కోసం ఈ సభ ఏర్పాటు చేసినట్లు, సమస్యల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. అధిక సంఖ్యలో రిటైర్డ్ కార్మికులు పాల్గొని సభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తవుటం సంపత్ కుమార్, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, పేరాల లక్ష్మణ్ రావు, గూడూరు మల్లారెడ్డి, నర్సయ్య, లింగయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు యజమానిపై కేసు నమోదు..

**జమ్మికుంట, జనవరి 25( మన వార్త ప్రతినిధి):**
రైస్ మిల్లు లో కులీ ప్రమాదవశాత్తు మృతి చెందగా కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మండలం శాయంపేట లోని (ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో జమ్మికుంట పట్టణానికి చెందిన బమ్మ వనిత (54) అనే మహిళా కూలీగా పనిచేస్తున్నది. ఈ నెల22 న మిల్లులో పని చేస్తుండగా తలకు కట్టుకున్న టవల్ ఎలివేటర్ యంత్రానికి చుట్టుకొని చెయ్యితో సహా యంత్రంలో ఇరుక్కుపోగా చెయ్యి కట్ అయింది.తలకు తీవ్ర గాయంకాగా సిబ్బంధీ వెంటనే శ్రీరామ్ హాస్పిటల్ కి తరలించారు. డాక్టర్ వైద్యపరీక్షలు నిర్వహించి, హజారా హాస్పిటల్ హన్మకొండ కి తీసుకెళ్ళమని చెప్పగా చికిత్స పొందుతూ 24న రాత్రి మృతిచెందింది. కొడుకు బమ్మా ఈశ్వర్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...




**ఇల్లంతకుంట జనవరి: 25 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామానికి చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం రోజున బోలగం విజయకు 60వేలు,పోతుగంటి సంజయ్ కు 38వేలు రొండ్ల సుమంత్ 22వేలు,ఆటో మెయిబెల్లి కి 32వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజురైన చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షుడు దయసాగర్,మాజీ ఎంపీటీసీ కాత సుమలత-మల్లేశం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రొండ్ల రాజిరెడ్డి,నందిరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లింగం,గూడ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి రాజయ్య గుప్తా విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ




**గజ్వేల్ జనవరి 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎంపీపీ స్వర్గీయ ఎన్సీ రాజయ్యగుప్త విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం శనివారం స్థానిక అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రధాన రోడ్డు లో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పురోహితులు, రాజశేఖర్ శర్మ, నంద బాల శర్మ, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,మాట్లాడుతూ గజ్వేల్ పేరు నలు దిశల వ్యాపింప చేయడానికి ఆనాడు ఎన్ సీ రాజయ్య చేసిన కృషి మరువలేనిదని వారిని గజ్వేల్ ప్రాంతం ఎప్పటికీ మరువదని గజ్వేల్ సర్పంచిగా గజ్వేల్ మండల ఎంపీపీగా వారు చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గం,పెద్ద ఎత్తున ఎన్ సి రాజయ్య అభిమానులు, కుటుంబ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ




**గజ్వేల్ జనవరి 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గాన్ని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు, అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రగతి నివేదిక బుక్స్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు రుణపడి ఉంటామని మాకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, ఐదు సంవత్సరాల కాలంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర 4వ, మహాసభలను జయప్రదం చేయండి..



**-సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్...**

**జమ్మికుంట, జనవరి 25( మన వార్త ప్రతినిధి):**
ప్రజా ఉద్యమాల సారథి, పేద ప్రజల గొంతుక,సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల సందర్భంగా సూచికగా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈరోజు నుండి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని హితవు పలికారు.ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను,ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు.రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బహిరంగ సభలో ప్రసంగిస్తారని అన్నారు.
ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ ,వడ్లూరి కిషోర్, నాయకులు సిరికొండ మదనయ్య, మారెపల్లి కిరణ్, కల్లూరి శీను, పుల్ల కర్ణాకర్, సుంకర కుమార్ , కేసారి రమేష్ , వేషాల రమేష్, సుభాష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సైరన్ తాళంతో దొంగతనాల నియంత్రణ ఎస్సై శ్రీకాంత్



**గంభీరావుపేట జనవరి 25 మనవార్త ప్రతినిధి**
సైరన్ తాళంతో దొంగతనాలను నియంత్రించవచ్చునని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. శనివారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో సైరన్ తాళంతో దొంగతనాలకు వచ్చినవారిని సులువుగా గుర్తించవచ్చునని కాలనీవాసులకు సైరన్ తాళాలపై అవగాహన కల్పించారు. దొంగతనాలు జరగకుండా ఏం చేయాలో అవగాహన కల్పించారు. ఇండ్లకు తాళాలు వేసి బంధువుల ఇళ్లకు లేదా వేరే ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు సైరంతో కూడిన తాళం వేసినట్లయితే దొంగతనానికి వచ్చిన వ్యక్తులు ఆ తాళాన్ని తాకడంతో భారీ శబ్దం వస్తుందని తెలిపారు. వచ్చే శబ్దానికి చుట్టుపక్కల వారు అప్రమత్తమై దొంగల్ని సులువుగా పట్టుకోవచ్చునని వివరించారు. తాళం ఎలా ఉపయోగపడుతుందో కాలనీలోని ఒక ఇంటికి తాళం వేసి ప్రత్యక్షంగా కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.